సృష్టికి మూలం ఆమె

అతివలు.. దేశ అభ్యున్నతికి కొలమానాలు

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

వార్త 8వ పేజీలో

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శనివారం 8 మార్చి 2025
8 పేజీలు

తాగునీటి ఎద్దడి నివారణ చర్య!

వేసవి దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి

మరమ్మతులకు గురయిన బోర్లు, చేతి పంపులు వినియోగంలోకి రావాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంభందిత అధికారులను హెచ్చరించారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తిరుపతి నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ఈ, డిఈ, ఏఈఈ తో త్రాగునీటి ఎద్దడి నివారణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా జిల్లాలో త్రాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున మండలాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో అన్ని జలాశయాలు నీటితో కళకళలాడు తున్నాయని, భూగర్బ జలాలు కూడా అందుబాటులో ఉన్నాయని, ఎటు వంటి ఆందోళన చెందాల్సిన పనిచేలేదని, అయితే ఆయా నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నా ముందుగానే స్పందించి ఆయా ప్రాంతాలకు సురక్షితమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా సంబందిత అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. ఆర్ డబ్ల్యుఎస్, సంబందిత అధికారులు జిల్లాలోని అన్ని బోరు బావులు, చేతిపంపులు, గ్రామీణ నీటి సరఫరా పథకాలు, ప్రజానీటి సరఫరా పథకాలు అన్ని సక్రమంగా పనిచేసేలే చూడాలని, వాటి మరమత్తులు వెంటనే చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని అమలు పర్చాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన త్రాగునీటిని పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉండాలని, క్రాష్ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ద పెట్టి త్వరగా పూర్తి చేసి వేసవి ప్రణాళికలను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ రవి కుమార్ నాయుడు, ఆర్ డబ్ల్యు. ఎస్డిఈ భాస్కర్ నాయుడు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల శ్రమ

అద్వితీయం

- తిరుపతి ఖ్యాతి వెనుక వారిదే కీలక పాత్ర
- మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ వ్యాఖ్య
- ఆరేళ్లుగా ర్యాంకుల సాధన కార్మికుల శ్రమ ఫలితమే
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి. తులసేంద్ర
- నగరంలో సఫాయి మిత్రల విగ్రహ ఏర్పాటు సంతోషదాయకం
- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ
- పండుగ వాతావరణంలో విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం
- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తరలి వచ్చిన పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర – తిరుపతి కార్పొరేషన్:

ఇంటిని చూసి ఇల్లాలిని చూడాలంటారు. తిరుపతి నగరాన్ని చూస్తే ఆ మాట గుర్తొస్తుంది. ఆధ్యాత్మిక నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం ఎందరో పారిశుద్ధ్య కార్మికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. రోడ్లన్నీ అద్దంలా.. కాలువలన్నీ శుభ్రంగా.. వీధులన్నీ పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో శ్రామికుల కష్టం అద్వితీయం. పనే పరమావధిగా భావిస్తూ రోడ్లపై పేరుకుపోతున్న చెత్తా, చెదారాన్ని తొలగిస్తూ నగర ప్రజల ఆరోగ్యాలు కాపాడుతున్నారు. స్వచ్ఛతలో దేశంలో తిరుపతికి ర్యాంకుల సాధనలో కార్మికులే సైనికులై కీర్తిని తెచ్చిపెడుతున్నారనడంలో సందేహం లేదు.

- వార్త 2వ పేజీలో

ప్రభుత్వ భూములను కాపాడాలి

- అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి
- వామపక్ష నేతలను తప్పుపట్టడం తగదు
- ఎస్సీవీ నాయుడు క్షమాపణలు చెప్పాలి
- కబ్జాకు పాల్పడ్డవారిపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి
- ఓటేరు చెరువు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పోరాటాలు ఉధృతం చేస్తాం
- మీడియా సమావేశంలో సీపీఐ, సీపీఎం, ఆర్‌పీఐ, రైతు సంఘం నాయకులు, ప్రజాసంఘాలు డిమాండ్

విశాలాంధ్ర –తిరుపతి: తిరుపతి రూరల్ మండలం సమీపోలో సర్వే నంబర్ 370, 376,377లలోని 36 ఎకరాల 70 సెంట్లు ప్రభుత్వ చెరువుకు సంబంధించిన స్థలానికి కబ్జా చేసేందుకు ఎస్సీబీ నాయుడు అతని అనుచరులు ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని తెలుసుకుని అడ్డుకునేందుకు వెళ్లిన వామపత్య నాయకుల పై తప్పుడు ఆరోపణలు చేసి హేళన చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు వామపక్ష నాయకులకు క్షమాపణ చెప్పాలని శుక్రవారం సాయంత్రం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

2

సాయినగర్ బ్రాందీ షాపు లైసెన్స్‌ను రద్దుచేయాలి: ఏఐవైఎఫ్

బ్రాందీ షాప్ ముందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన

- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరచూరి రాజేంద్రబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి డిమాండ్

- వార్త 2వ పేజీలో

అద్వితీయం

(మొదటి పేజీ తరువాయి)

పండుగలా సఫాయి మిత్రల విగ్రహ ఆవిష్కరణ: తిరుపతినీ ఆధ్యాత్మికంగానూ, సంస్కృతి, సాంప్రదాయాలు భావితరానికి తెలజెప్పేలా నగరపాలక సంస్థ అధికారులు పలు గోడలకు చిత్రాలు, ప్రధాన కూడళ్లో విగ్రహాలు ఏర్పాటు చేయిస్తున్నారు. అందులో భాగంగా బస్టాండు వద్దనున్న పూర్ణకుంభం సర్కిల్లో సఫాయి మిత్రల విగ్రహాలను ఏర్పాటు చేయించారు. శుక్రవారం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ హాజరైయ్యారు. ముందుగా పారిశుద్ధ కార్మికులు కష్టనష్టాలతో కూడిన పాటలు, తిరుపతి నగరానికి వారు చేస్తున్న సేవలపై ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, నాగరాజు, గుర్రప్ప, సూరి తదితరులు ఆలపించిన గేయాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ యువఅన్వేష్ సఫాయి మిత్రల విగ్రహా ఆవిష్కరణ చేపట్టిన అనంతరం పారిశుధ్య కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుపతి ఖ్యాతిని, పవిత్రతను కాపాడడంలో కార్మికులు సైనికుల్లా పనిచేస్తున్నారని కొనియాడారు. 2022లో స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగా మొదటి ర్యాంకు సాధించడం వెనుక పారిశుధ్య కార్మికుల పాత్రే కీలకమని తెలిపారు. కార్మికులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. తగిన జాగ్రత్తలు పాటిస్తూ కార్మికులు తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. తమ వంతు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సఫాయి మిత్రల విగ్రహ ఆవిష్కరణ తన చేతుల మీదుగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి. తులసేంద్ర మాట్లాడుతూ గత ఆరేళ్లుగా స్వచ్ఛ సర్వేక్షన్లో ర్యాంకులు సాధిస్తూ.. నగర ప్రజలకు ఆరోగ్యాన్ని అందిస్తూ అహర్నిశలూ కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల విగ్రహ ఆవిష్కరణ చేయడం సంతోషించాల్సిన విషయం అన్నారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన కమిషనర్ మౌర్యకు అభినందనలు తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించి సౌకర్యాలు కల్పిస్తున్న కమిషనర్కు ధన్యవాదాలు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తిరుపతిలో సఫాయి మిత్రల విగ్రహ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. అందుకు కృషి చేసిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి. తులసేంద్ర, సహకరించి కమిషనర్ మౌర్యకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రాజా సంఘాల నాయకులు చిన్నం పెంచలయ్య, జే.రామచంద్రయ్య, నగర కార్యదర్శి విశ్వనాథ్, నాయకులు ఎన్ డి రవి, శివ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు దొరస్వామి, ప్రదీప్, జనరల్ సెక్రటరీ మదన్ మోహన్, ఉప జనరల్ సెక్రెటరీ ఉమాపతి, సెక్రెటరీలు వంశీ, డిల్లిబాబు, వెంకటరమణ, హరి, గుర్రప్ప, ఇందుమతి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి) డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ నాయకుడు కందారపు మురళి వంద వాసి నాగరాజులు, సిపిఐ పార్టీకి చెందిన మురళి, ఆర్పిఐ పార్టీకి చెందిన అంజయ్యలు మాట్లాడారు. ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడంలో వామపక్షాలు ఎప్పుడు పోరాడుతాయని వారు తెలిపారు. చంద్రబాబు మోడీలు ఎవరైనా సరే తప్పు చేస్తే ఎదు రెడ్డి పోరాడేది ఎర్రజెండా మాత్రమే అని వారు తెలియజేశారు. 1909 నుంచి ఓటేడి చెరువు ప్రభుత్వానికి సంబంధించినదిగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది అన్నారు. ఒకప్పుడు పేరూరు, ఆ విలాల చెరువులు భూగబ్బాదారుల నుంచి పర్యవేక్షించబడిన సంగతి గుర్తు చేశారు. రాయలనాటి చెరువులను కూడా భూ కబ్జాదారులు చెరువులోని నీటిని గండి కొట్టి లారీలతో ఎర్ర మట్టిని తోలించి చదును చేస్తుంటే జిల్లా రెవెన్యూ అధికారులు కలెక్టర్ చూస్తూ ఉన్నారని వాము వచ్చారు ముందడుగు వేసిన అనంతరం బోర్డులు పెట్టారని తెలిపారు. జిల్లా అధికారులు ప్రభుత్వ భూములు చెరువులను పరిరక్షించడంలో సమర్థవంతంగా వ్యవహరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఓటేరి చెరువు కబ్జాపై మాట్లాడిన విషయం అందరికీ విధితమే అన్నారు. తమ భూములైతే భూకబ్జాదారులు కోర్టులో పేద వేసి తెచ్చుకోవాలని ఇలా బహిరంగంగా కబ్జాకు పాల్పడటం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో ల్యాండ్ గ్రాఫిక్ యాక్టు వ్యతిరేకించే వారిపై ఏడు సంవత్సరాలు జైలు శిక్ష తప్పదు అని చెప్పడం తెలిసిందేనన్నారు. కార్యాలయానికి వెనుకవైపున ఇలా కబ్జాకు చెరువు గురవుతుంటే చూసి చూడనట్లు వ్యవహరించడం వారు విమర్శించారు. సుమారు 1000 కోట్లు. కు సంబంధించిన ఓటేడి చెరువు భూములను కబ్జాకు పాల్పడుతున్నారని వామపక్షాలు అధికారులను అడ్డుకోమని కోరమన్నారు. ఓటేరు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి న్యాయ పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో చిన్నం పెంచలయ్య రాధాకృష్ణ విశ్వనాథ్, జై చంద్ర గోవిందయ్యలు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం..

– బస్సు – లారీ ఢీ..

ఏడుగురి దుర్మరణం – 25మందికి గాయాలు

విశాలాంధ్ర – పుత్తూరు: నగరి నియోజకవర్గంలో నగరి జాతీయ రహదారి తిరుత్తని సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు–లారీ ఢీకొవడంతో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో 25 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డవాళ్లను ఆస్పత్రికి తరలించారు. తిరువళ్లూరు జిల్లాలోని తిరుత్తని సమీపంలోని కోలింగర్ రాష్ట్ర రహదారిపై బస్సు, టిప్పర్ లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడు మంది మరణించినట్లు సమాచారం. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే తిరుత్తని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విడుదలై సంచలనం రేపుతోంది. సీసీటీవీ ఫుటేజీలో, ఎదురుగా వస్తున్న లారీ పెట్రోల్ బంక్ దగ్గరకు వస్తున్న బస్సును ఢీకొట్టింది. బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయకచర్యలు చేపట్టారు.

సాయినగర్ బ్రాందీ షాపు లైసెన్స్‌ను రద్దుచేయాలి

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాందీ షాపును తక్షణమే లైసెన్స్‌ను రద్దుచేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరచూరి రాజేంద్ర బాబు , రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి డిమాండ్ చేశారు .తిరుపతి శ్రీ పద్మావతి బైరాగిపట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో రెసిడెన్షియల్ ఏరియాలో మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఫ్లెండ్లీ బ్రాందీ షాపుకు వ్యతిరేకంగా అర్ధనగ్న నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పరచూరి రాజేంద్ర బాబు కత్తి రవి తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీలో తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతులలో ఓ పక్క 50వేల మంది పైగా అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నాయని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్టడానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అవిలీల సాయి నగర్ చెందిన విద్యార్థులు స్కూలుకు కాలేజీకి వెళ్లాలంటే మందుబాబుల భయాందోళనకు గురవుతున్నారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విగాథం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎక్స్చేంజ్ అధికారులు చెప్పిన చూచిచూన్నట్టు వ్యవహరించడం సరైంది కాదని అందుకోసమే అసలు వారు పోరాటానికి పిలుపునిచ్చామని తెలియజేశారు. రాబోయే కాలంలో ఈ బ్రాందీ షాపుని ఇలానే నడిపితే స్థానిక నివాస ప్రజలను, విద్యార్థులను ఏకం చేసి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షా కార్యదర్శి ఏ జయకృష్ణ ఎం.రామకృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు తుండు మల్లికార్జున్ నాగరాజు శ్రీనివాసులు పట్టణ కార్యదర్శి పూర్ణ వీరబాబు మునేశ్వర్ విక్రం మనీ తదితరులు పాల్గొన్నారు.

మార్చి 15న అమరావతి శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీనివాస కళ్యాణోత్సవం

– టీటీడీ ఈవో జె.శ్యామలరావు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : అమరావతిలోని శ్రీవారి ఆలయంలో మార్చి 15న శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. శ్రీనివాస కళ్యాణం సందర్భంగా ఆయన అమరావతిలో టీటీడీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, 2018లో అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు 25 ఎకరాల స్థలం కేటాయించి 2019లో శంకుస్థాపన చేశారని తెలిపారు. 2022లో ఈ ఆలయం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. శ్రీవారి వైభవాన్ని నాలుగు దిశల వ్యాప్తి చేసేందుకు టీటీడీ శ్రీవారి కళ్యాణం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ క్రమంలో అమరావతిలోని భక్తులు పెద్ద ఎత్తున శ్రీవారి కల్యాణాలు నిర్వహించాలని కోరడంతో టీటీడీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టిందన్నారు. మార్చి 15న టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవారి కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి దాదాపు 25వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పారు. భక్తులకు సంతృప్తికరంగా శ్రీవారి కల్యాణం వీక్షించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులందరికీ తాగునీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేనున్నట్లు తెలిపారు. భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజధాని అమరావతి ప్రాంతంలో ఈ కార్యక్రమంపై ఇప్పటికే శ్రీవారి ధర్మ రథాలతో ప్రచారం చేస్తున్నామన్నారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ఛానల్ లో ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, దేవాదాయశాఖ కార్యదర్శి వినయ్ చంద్, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, దేవాదాయ శాఖ ఇంఛార్జి కమిషనర్ రామచంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ భార్గవతేజ, ఎస్పీ సతీష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వారపు సంత బహిరంగ వేలం పాట

విశాలాంధ్ర – పుత్తూరు : నారాయణ వనం మండలంలో కొండల చెరువు గ్రామపంచాయతీ నందు, 2025–26 ఆర్థిక సంవత్సరమునకు వారపు సంత కొండల చెరువు గ్రామ పంచాయతీకి చెందిన ఆదాయం వనరులను అనగా వారపు సంతను గ్రామసచివాలయం నందు ఈనెల మార్చి 15 3 2025 తేదీ నాటికి శనివారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలము జరుపబడును వేలపు పాటకు షరతులకు లోబడి డిపాజిట్ సాల్వెని ఉన్నవారు కొండల చెరువు గ్రామపంచాయతీ పేరు మీద డిడి రూపంలో 10 వేల రూపాయలు నగదు డిపాజిట్ చెల్లించవచ్చు సాల్వెని లేనివారు 30 వేల రూపాయలు చెల్లించి వేలంలో నందు పాల్గొనవచ్చు అని గ్రామపంచాయతీ కార్యదర్శి మునివాసులు ఒక ప్రకటనలో తెలిపారు మాట్లాడుతూ షరతులు ప్రకారం గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీ ఉండరాదు క్రిమినల్ కేసులు క్రింద శిక్ష పొందిన వారు వేలం పాటలో పాల్గొన్న రాదు సాల్వెని సర్టిఫికెట్ ఉన్నవారు డిపాజిట్ 10000 వేల రూపాయలు చెల్లించవలెను సాల్వెని సర్టిఫికెట్ లేని వారు డిపాజిట్ రూపంలో 30000 రూపాయలు చెల్లించి దాలంపర్ల పాల్గొనవలెను వేశములు పాల్గొని డిపాజిట్ పైకం రూపమున చెల్లించి వేలంలో పాట పాడినవారు హెచ్చు పాట పూర్తి పైకం చెల్లించవలెను ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

స్విమ్స్ ఆధ్వర్యంలో వళ్లిపేడు పిహెచ్ సిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

– వైద్యాధికారి డాక్టర్ జె.దినేష్

– కొత్తపట్నం, సిద్ధవరం గ్రామాల్లో మహిళలకు మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరు డివిజన్ లోని వళ్లిపేడు పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభించినట్లు వైద్యాధికారి డాక్టర్ జె.దినేష్ తెలిపారు. ఇందులో భాగంగా కొత్తపట్నం, సిద్ధవరం గ్రామాల్లో మహిళలకు నోటి పరీక్షలతోపాటు మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సుల్లో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.కాగా, మార్చి 10న వంజివాక, కొక్కుపాడు, మార్చి 11న నెల్లూరుపల్లి కొత్తపాళెం, ఉడతవారి పాళెంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను, డాక్టర్ పద్మావతి, సర్పంచులు తిరుపాలయ్య, సుజాత, ఉప సర్పంచ్ ప్రసాద్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు అల్లాభక్షు, మధు, హిమజ, స్థానిక నాయకులు మురళి, రామలింగారెడ్డి, సూపర్వైజర్ భువనేశ్వరి, ఎంఎల్ హెచ్ పిలు ఇ.గౌతమి, ఇ.సౌజన్య, ఏఎన్ఎం కె.నాగమణి, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలోని అన్ని ప్రాంతాలలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం

స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర – తిరుపతి: నగరంలోని ఏ ప్రాంతంలో ఏమి జరిగినా తెలిసేలా అన్ని ప్రాంతాల్లో సి.సి.కె మెరాలు ఏర్పాటు చేయాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో భాగంగా నగరంలో సి.సి.కెమె రాలు ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను శుక్రవారం ఉదయం స్మార్ట్ సిటీ, నగరపాలక సంస్థ, పోలీసు అధికారులతో కలసి పరిశీలించారు.

టెన్త్ పరీక్షల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలి

పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు: ఆర్‌జెడి

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా, భాధ్యతా యుతంగా పనిచేసి పరీక్షల నిర్వహణకు కృషి చేయాలని విద్యాశాఖ ఆర్ జె డి శామ్యూల్ పేర్కొన్నారు.శుక్రవారం చిత్తూరులోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరం నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పై విద్యా శాఖ ఆర్ జె డి, జిల్లా రెవెన్యూ అధికారి కే. మోహన్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి వరలక్ష్మి తో కలసి చీఫ్ సూపరెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సి -సెంటర్ కస్టోడియన్లలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ జె డి మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యులైన అధికారులం దరూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించాలన్నారు. పబ్లిక్ పరీక్షల నిర్వహణపై కొంతమందికి అనుభవం ఉండవచ్చునని కొంతమంది మొదటిసారి చేస్తుంటారని అయినప్పటికీ ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని తెలుసుకొని ఎటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా పనిచేయాలన్నారు. పరీక్షల నిర్వహణ ను ప్రతి ఒక్కరూ ఛాలెంజ్ లాగా తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో ప్రతి అంశం ఎంతో ముఖ్యమైనదని, పరీక్షల నిర్వహణానంతరం స్ట్రాంగ్ రూమ్ లో జాగ్రత్తపరిచే వరకు అప్రమత్తంగా ఉండాలని కస్టోడియన్లకు తెలిపారు.రోజువారి పరీక్షల ఆధారంగా క్వశ్చన్ పేపర్ లను తేది, సబ్జెక్టు కోడ్ కలిగిన లేబుల్ అంటించడం వల్ల గందరగోళం ఉండదని, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే విధానంపై జాగ్రత్త వహించాలని, పరీక్షల నిర్వహణ లో సిట్టింగ్ స్క్వాడ్ చాలా కీలకమని, పరీక్షలు ప్రారంభానికి ముందు రోజు స్టోరేజ్ పాయింట్ ను కస్టోడియన్స్ , ఇన్విజిలేటర్లతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఆరోజుకు సంబంధించిన క్వశ్చన్ పేపర్ ని తీసుకుని, పరీక్ష కేంద్రానికి చేరుకుని బీరువాలలో భద్రపరచాలని,పరీక్షా సమయం నకు ముందుగా ఉ . 9:15 కు బీరువా నుంచి తిరిగి ఓపెన్ చేసి పరీక్ష నిర్వహించాలని పరీక్ష నిర్వహణలో సమయపాలన చాలా ముఖ్యమని కాబట్టి ప్రతి ఒక్కరూ సమయపాలన తో పనిచేసి ఈ పరీక్షల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు.పబ్లిక్ పరీక్షల బోర్డు ఇచ్చిన ఆదేశాలలో తూచా తప్పకుండా పాటిం చాలని, ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ పాత్ర కీలకమని, వీరిద్దరి సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో తప్పిదాలు జరగకుండా చూసుకోవడం వారి బాధ్యత అని, ప్రతిరోజు ప్రశ్నాపత్రాలు సరైనవా కాదా, పరీక్ష కోడ్ సరైనవో కాదో చూసి పరీక్ష నిర్వహించడం వీరి బాధ్యత అని తెలిపారు. పరీక్ష నిర్వహణలో ఇటువంటి సందేహాలు ఉన్న మీకు అందించిన కరదీపికలో పరిష్కారం పొందుపరిచి ఉంటుందని, ఈ కరదీపికను పూర్తిగా విశదీకరించినట్లయితే ఎటువంటి సందేహాలు ఉండవని తెలిపారు. విద్యార్థులకు అవసరాలైన త్రాగునీరు అందించేలా, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు., విద్యార్థులకు బుక్లెట్లలో, ఓఎంఆర్ షీట్ లలో ఎటువంటి సందేహాలు ఉన్న ఇన్విజిలేటర్లు వారి సందేహాన్ని తీర్చాలన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరెండెంట్స్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, సి సెంటర్ కస్టోడియన్లలు,ఎం ఈ ఓ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీనివాస కళ్యాణోత్సవం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన టిటిడి ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మార్చి 15న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం, వెంకట పాలెంలో జరుగనున్న శ్రీనివాస కల్యాణోత్సవంకు సంబంధించిన వాల్ పోస్టర్ ను టిటిడి ఈవో జె శ్యామల రావు టిటిడి మరియు గుంటూరు జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. వెంకట పాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్స వంకు సంబంధించి అమరావతి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామ న్నారు. తిరుమలలో శ్రీవారి కళ్యాణాన్ని వీక్షించలేని భక్తులకు ఇది అపూర్వమైన అవకాశం అని మాట్లాడారు. అమరావతి పరిసర ప్రాంతాల్లోని భక్తులు వెంకట పాలెంలో జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, టిటిడి సిఈ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఏపీపీజీసెట్ కన్వీనర్ స్వచ్ఛందంగా రాజీనామాచేయాలి

: ఐక్య విద్యార్థి సంఘాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పీజీ ప్రవేశాలకు నిర్వహిస్తున్న కామన్ ప్రవేశ పరీక్షను రద్దు చేయాలని శు క్రవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల సమన్వయకర్త అశోక్ కుమార్, జి ఎన్ ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పాలిత్యా శివశంకర్ నాయక్ ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి చిన్న బిసిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తిరుమలేష్, నల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు సుందర్రాజు, జేబీఎస్ఎఫ్ కన్వీనర్ భార్గవ్ సాయి మాట్లాడుతూ కామన్ ప్రవేశ పరీక్ష వలన రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని, తరగతి గదులు ఖాళీగా దర్శనమిస్తున్నాయని, ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రంలో ఉన్నత విద్య పూర్తిగా నాశనం అయిందని వారు తెలిపారు.అంతే కాకుండా ఈ యొక్క ప్రవేశ పరీక్ష వలన యూనివర్సిటీలకు ఆదాయాలు కూడా తగ్గిపోయాయని, విద్యార్థులు లేకపోవడం వల్ల పీహెచ్డీ చేస్తున్న పరిశోధక విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లాయని, ప్రస్తుతం పని చేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్లు ఉద్యోగాలు ఎప్పుడు ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియని పరిస్థితి నెలకొందని వాళ్ళు వాపోయారు.బడుగు బలహీన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పీజీ సెట్ కన్వీనర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ పీసీ వెంకటేశ్వర్లని స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని వారు కోరారు.అంతేకాకుండా కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన బ్యానర్లని పోస్టర్లని వారు చింపివేసి తమ యొక్క నిరసన తెలిపారు.అనంతరం పిజి సెట్ కన్వీనర్ స్పందిస్తూ మీ యొక్క అభ్యర్థనను దృష్టిలో ఉంచుకొని ఈ పీజీ సెట్ లో ఉన్న సమస్యలను నేరుగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్,ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి వినోద్, ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షుడు రంజిత్ నాయకులు చంద్రనాయక్, ఓం రాజులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- గూడూరు డిఎస్పి గీతా కుమారి

విశాలాంధ్ర - గూడూరు : వాహనాలు నడిపే వారంతా నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే అపరాధ రుసుము విధించడంతోపాటు, కేసులు నమోదు చేస్తామని గూడూరు డి.ఎస్.పి గీతా కుమారి పేర్కొన్నారు. శుక్రవారం పోటు పాలెం కూడలి, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల మార్గంలోని మిని బైపాస్ వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన రహదారుల్లో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న దదున వాటి నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటా మన్నారు. వాహనాలు అతివేగంతో నడిపిన, డ్రైవింగ్ చేసిన చర్యలు తప్ప ఉన్నారు. అనంతరం రాంగ్ రూట్లో వచ్చిన నాలుగు వాహనాల పై కేసు నమోదు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను వినియోగించుకోండి: సిఐ

విశాలాంధ్ర - చంద్రగిరి: వేసవి సెలవులకు, ఇతర కార్యక్రమాలు పై ఊరు వెళ్ళే మండల ప్రజలు పోలీసులు ఇచ్చే ఉచిత సేవలను వినియోగించుకోవాలని చంద్రగిరి సి.ఐ. సుబ్బరామిరెడ్డి సూచించారు.సంవత్సరం లో ఎప్పుడు ఇంటి నుండి ఊరు వెళ్లినా పోలీసులకు సమాచారం ఇస్తే లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎం.ఎస్) ద్వారా మీ ఇళ్ళు పోలీస్ రక్షణ లో ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజా భద్రతను పెంపొందించడానికి తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఎస్.వి హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో కొనసాగిస్తున్న ఈ ప్రయత్నంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. లాక్ట్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ను మీ ఇంటికి అమర్చుకుని ప్రశాంతంగా మీరు ఊరు, ఇతర ప్రదేశాలకు వెళ్ళి నిశ్చింతగా తిరిగి రావచ్చన్నారు. మీరు ఊరు వెళ్లి తిరిగి వచ్చేంతవరకు మీ ఇల్లు పోలీస్ రక్షణలోనే ఉంటుందని ఎలాంటి అభద్రతకు గురి కావాల్సిన పనిలేదని తెలిపారు. ఇంటిని వదిలి ఊళ్ళకు వెళ్ళే నివాసితులకు పోలీసులు అదనపు రక్షణను అందించడమే దీనియొక్క ప్రాథమిక లక్ష్యమన్నారు.దొంగతనాలు మరియు ఆస్తి నష్టం, ప్రమాదాన్ని తగ్గించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నివాసితులు తమ స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించడం లేదా డైల్ 112/94407 96760 నెంబర్లను సంప్రదించ చడం ద్వారా ఈ అవకాశాన్ని ను ఉచితంగా పొందవచ్చని తెలిపారు. ఈ సేవ యొక్క లక్ష్యం ప్రజల భద్రత అని తెలిపారు. బయట ఊర్లకి వెళ్ళిన వారి నమోదిత గృహాలపై పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా నిఘా ఉంచుతామని అంతేకాకుండా కమాండ్ కంట్రోల్ నుండి 24/7 లైవువాచ్‌చేస్తూ ఉంటామన్నారు.ఈఎల్.హెచ్.ఎం.ఎస్. సర్వీస్ పూర్తిగా ఉచితమని అవసరమైన ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఆడిట్ విజయవంతం

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు డిగ్రీ కళాశాల లో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులు అందరూ.జవాబుదారీ. జవాబుదారీతనాన్ని కలిగివుండాలని, విద్యాసంబంధ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు.. ప్రభుత్వ కళాశాలల్లో చదివే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి అధ్యాపకులందరూ కృషి చేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో శుక్రవారం నాడు అకడమిక్ ఆడిట్ జరిగింది. కళాశాల యొక్క విద్యా కార్యక్ర మాలు, విధివిధానాలు మరియు ప్రక్రియలను క్రమబద్ధంగా మూల్యాంకనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాశాల విద్యాశాఖకు చెందిన ఇద్దరు అధికారులను పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు.డాక్టర్ వినీల, డాక్టర్ మాలతి కళాశాలకు సంబంధించినటువంటి అన్ని విభాగాలను ప్రయోగశాలలను, గ్రంథాలయం. లోగల.వసతులను,ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మొదలైన విభాగాలను తనిఖీ చేశారు. ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. కళాశాల అన్ని విభాగాలను పరిశీలించిన తర్వాత సాయంకాలం నాలుగు గంటలకు ఎగ్జిట్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తనిఖీ నిర్వహించిన అధికారులు మాట్లాడుతూ కళాశాల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తపరిచి, మరింతగా అభివృద్ధి చెందడానికి పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య బోధనతో పాటు వ్యక్తిత్వ వికాస నిర్మాణము,ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలకు సంబంధించినటువంటి అనేక కార్యక్రమాలను కళాశాలలో ఏర్పాటు చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ పి. సుజన, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కోటేశ్వరయ్య, వి. వీరయ్య, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బాలికల హక్కులు, రక్షణే లక్ష్యంగా మహిళా దినోత్సవ వేడుకలు

- శ్రీసిటీ బెర్లిన్ పైపు సపోటర్స్ కంపెనీ ఎం.డి.జితేంద్ర చోప్రా

విశాలాంధ్ర-సత్యవేడు: బాలికల హక్కులు,రక్షనే లక్ష్యంగా మహిళా దినోత్సవం వేడుకలను జరుపుకుంటున్నామని సత్యవేడు శ్రీసిటీ బెర్లిన్ పైపు సపోటార్స్ కంపెనీ మేనే జింగ్ డైరెక్టర్ జితేంద్ర చోప్రా గుర్తు చేశారు.శు క్రవారం మార్చి 8వ తేదిన మహిళా దినోత్స వం పురస్కరిం చుకొని వానెల్లూరు దళితవాడ ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఆశాలత ఎబినైజర్ అధ్యక్షతన బాల్య వివాహల నిర్మూలన,బాలికల బడిబాటపై పాఠశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా బెర్లిన్ పైపు సపోటర్స్ కంపెనీ ఎండి జితేంద్ర చోప్రా మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభించిందన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చదువుకు దూరమయ్యే పరిస్థితులు ఉంటున్నారు. పైగా 18 సంవత్సరాలు లోపు బాలికలు వివాహం చేసుకుంటే వారిపై అసమాన ప్రభావం పడుతుంది అన్నారు. దీంతోపాటు పేదరికంలో చిక్కుకుని ఆరోగ్యం కూడా క్షీణించే అవకాశాలు ఉంటాయన్నారు.అయితే గతంతో పోలిస్తే మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమా నంగా రాణిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. దీనికంతకటికి మహిళలు చదువుకోవడం వల్ల ఇది సాధ్యపడుతుందన్నారు.చదువులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యార్థి నులు ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్న అవకాశా లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపుని చ్చారు.గ్రామ సర్పంచ్ ఆశాలత ఏబినైజర్ మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదువుకోడానికి ప్రభుత్వ పాఠశా లలో అనేక సౌకర్యాలను ప్రభుత్వ కల్పిస్తున్నట్టు గుర్తుచేశారు. పైగా మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి రాజ్యాం గం కల్పిస్తున్న అవకాశాలను అందుపుచ్చు కోవాలని ఆమె చెప్పారు. తదనంతరం కంపెనీ హెచ్ఆర్ లు షేక్ అల్తాఫ్,రాధిక తదితరులతో కలిసి దాదాపు 80 మంది విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు శ్రీసిటీ బెర్లిన్ పైపు సపోటర్స్ కంపెనీ ఎండి జితేంద్ర చోప్రా బహుమతులను ప్రధానం చేశారు.అంతకు మునుపు పాఠశాల ప్రాంగణంలో చెట్లు నాటడంతోపాటు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు,కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్లోకి హైలెక్స్ బ్లాక్ ఎడిషన్ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి: టయోటా కిర్లోస్కర్ మోటార్ సంస్థ నూతనంగా తయారుచేసిన హైలక్స్ బ్లాక్ ఎడిషన్ను మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రత, ప్రీమియం సౌకర్యంతో, హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ఆన్, ఆఫ్-రోడ్ రెండింటిలోనూ సాటిలేని డ్రైవింగ్ విశ్వాసాన్ని నిర్ధారిస్తుందన్నారు. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ధర రూ. 37,90,000/- ఎక్స్-షోరూమ్ (ఎక్స్-షోరూమ్ స్థాయిలో ధర దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది). 6-స్పీడ్ ఆటోమేటిక్ (500 ఎన్ ఎం టార్క్)తో 2.8ఎల్ ఫోర్-సిలిండర్ టర్బో-డీజిల్ ఇంజిన్ కలిగివుంది. 4%ౙ%4 డ్రైవ్‌ట్రెయిన్ అత్యుత్తమ ఆఫ్-రోడ్ సామర్థ్యం, పనితీరును నిర్ధారిస్తుందన్నారు. బ్లాక్ అవుట్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్ కవర్లు, డోర్ హ్యాండిల్స్, డోర్ మోల్డింగ్‌లు, మెరుగైన ప్రయాణీకుల రక్షణ కోసం 7 ఎస్ ఆర్ ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లు, మెరుగైన హ్యాండ్లింగ్, స్టెబిలిటీ కోసం వెహికల్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, ఆఫ్-రోడ్ వంపుతిరిగిన డ్రైవింగ్ భద్రత కోసం ఎలక్ట్రానిక్ డిఫరెన్షియల్ లాక్, ఆటోమేటిక్ హిల్ అసిస్ట్ కంట్రోల్, డౌన్‌హిల్ అసిస్ట్ కంట్రోల్ వంటివి ఈ వాహనానికి అమర్చమన్నారు. ఇరుకైన ప్రదేశాలలో సైతం సులభమైన నియంత్రణ కోసం ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు. విలాసవంతమైన ఇంటీరియర్ అనుభవం కోసం ప్రీమియం లెదర్ సీట్లు, పూర్తిగా ఆటోమేటిక్ ఉష్ణోగ్రత నియంత్రణ, మెరుగైన సౌలభ్యం కోసం ఇంజిన్ పుష్ స్టార్ట్/స్టాప్ బటన్‌తో స్మార్ట్ ఎంట్రీ, సౌకర్యవంతమైన కనెక్టివిటీ కోసం ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్ ప్లే తో ఎనిమిది అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ టచ్‌స్క్రీన్, ఆటో-డిమ్మింగ్ రియర్-వ్యూ మిర్రర్ ఫంక్షన్ కోసం ఎలక్ట్రోక్రోమిక్ ఇన్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్, సురక్షితమైన పార్కింగ్ సహాయం కోసం ఆడియో డిస్‌ప్లేతో రివర్స్ పార్కింగ్ కెమెరా కలదని తెలిపారు. దీనిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదుట ధర్నా

విశాలాంధ్ర - తిరుపతి: యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపు మెరకు స్థానిక ఏరియాలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదుట కన్వినర్ పి. విజయ బాస్కర్, ప్రధాన కార్యదర్శి జే.ధన్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాధి డిమాండ్లను పరిష్కరిస్తామని ఇచ్చిన హామిని నెరవేర్చకుండా కాలమాపన చేస్తున్నారని తెలిపారు. డిమాండులు: 1.బ్యాంకులన్నిటిలో అన్ని క్యాడర్లో ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. 2. వారానికి 5 రోజులు పనిదినాలు కల్పించాలి.3 .పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.4. పెండిగ్ డిమాండ్లను పరిష్కరించాలి5. బ్యాంక్లలో అవుట్ సోర్స్ంగ్ విధానాన్ని రద్దు చేయాలి.పైన పేర్కొన్ని డిమాండ్లను నెరవేర్చకపోతే మార్చి24, 25వ తేదీలలో దేశ వ్యాప్తంగా అన్ని బ్యాయల్లో ఉద్యోగులు, అధికారులు దాదాపు 9 లక్షల మంది సమ్మెలో పాల్గొంటానని తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం చర్చలకు పిలిచి తమ డిమాండ్లలను పరిష్కరించాలని తెలిపారు.తిరుపతి బ్యాంక్ ఉద్యుగుల సమనవ్వయ కమిటి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనార్ధన్, భాస్కర్, కేశవరెడ్డి, సుమలత, రేష్మ, నిర్మల, వెంకటలక్ష్మి, మహేష్, మహేష్ బాబు. నందకుమార్, పవన్ కుమార్ శంకర్ రావు ,లక్ష్మీపతి, నటరాజ్ మరియు భ్యాంకుల ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

ఎండకు తిరిగి వచ్చారు.. కాస్త మజ్జిగ తాగండి

విశాలాంధ్ర - పూతలపట్టు: ఎండను తిరిగి వచ్చారు కాస్తశీతల పానీయాలు సేవించండి. భక్తులకు మండే ఎండలకు చక్కటి చల్లని మజ్జిగ పంపిణీ. మండే ఎండల్లో చల్లటి ద్రవహారము అప్పుడే ఎండలు ప్రారంభమై శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ఆలయ అధికారులు భక్తులకు ఎండల్లో శరీరాన్ని ఆహ్లాదకరంగా ఆరోగ్యంగా ఉండాలని ఆలయం నందు ఆలయంలో భక్తులకు చల్లటి మజ్జిగను అందిస్తున్నారు. వేసవి ఉష్ణోగ్రత ముంచుకొస్తున్న తరుణంలో ప్రతిరోజు ఆలయ అధికారులు భక్తులకు చల్లని శీతల పానీయాలు పంపిణీ చేయుచున్నారు.

ప్రమాదాలకు నిలయంగా మర్రిగుంట సర్కిల్

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట మండలంలోని మర్రిగుంట సమీపంలోని నాయుడుపేట పూతలపట్టు హైవేపై నూత నంగా నిర్మించిన సర్కిల్ నందు శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే పెళ్లకూరు మండలం నెలబల్లి భీమవరానికి చెందిన వలస కూలీలు బ్రతుకుతెరువు కోసం రోడ్డు పనులు చేస్తుండగా వాహనం దూసుకెళ్లడం తో రమణమ్మ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురు తీవ్ర గాయాలు పాలయ్యారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ తిరుపాల్ మృతి చెందాడు. ఈ ఘటనపై గాజుల మన్యం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేతలు అరెస్ట్

విశాలాంధ్ర - రేణిగుంట: గంజాయి విక్రయిస్తున్న యువకులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీఈ శ్రీనివాస రావు తెలిపారు. శుకవ్రారం ఆయన మీడియాకు వివరాలను వెల్లడించారు. అర్బన్ సీఐ శరత్ చంద్ర, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తమ సిబ్బందితో అనుమానిత ప్రాంతాలైన ప్రభుత్వ బాలుర హై స్కూల్ ప్రక్కన హిందూ స్మశాన వాటిక వద్ద గంజాయి అమ్ముతున్న ఐదు మంది వ్యక్తులు వినాయక్ నగర్ చెందిన స కాజేరి రాజు, 21 సం:, పాంచాలి నగర్ కు చెందిన కాజేరి రాము 20 సం:, అడపాల సాయి ప్రసాద్ 27 సం:, ఏఎన్ఆర్ కాలనీకి చెందిన గురవయ్య, 20 సం:, పాంచాలి నగర్ కు చెందిన రాము మదన్ 21 సం:. ఐదు మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ఒక కేజీ గంజాయి స్వాదినం చేసుకున్నారు. వారిపై పలు సెక్షన్లో కేసు నమోదు చేసి తిరుపతి కోర్టు ముందు హాజరు పరిచారు. కోర్టు వారికి రిమాండ్ విధించారు.

షూటింగ్ బాల్ క్రీడాకారునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో స్పోర్ట్స్, గేమ్స్ కోచ్‌గా పనిచేసిన అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన సీనియర్ షూటింగ్ బాల్ క్రీడాకారుడు మహమ్మద్ యూసఫ్ బాష, నేపాల్ దేశంలో ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి 3 తేదీ వరకు జరగిన 2 ఏషియన్ షూటింగ్ బాల్ పోటీలలో ఘన విజయం సాదించి, ఫైనల్ ఆటలో పాకిస్తాన్ జట్టును మట్టి కరిపించి ఛాంపియన్ గా నిలిచిన భారత జట్టులోని సభ్యుడుగా ఉన్నందుకు అతనిని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహమూద్, వారి అధ్యాపక బృందం, వ్యాయామ అధ్యాపక అసోసియేషన్ సభ్యులు ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి. వీరారెడ్డి, బి. గోఅవర్ధన రెడ్డి, బి. మహేష్, యెస్. హరికుమార్, పి డి అసోసియేషన్ పలమనేరు జోన్ అధ్యక్షుడు టి.యెస్. రమణ, సురేష్, అజయ్, సూర్యప్రకాష్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

సస్పెండ్ అయిన ప్రధాన అర్చకులకు హైకోర్టులో స్వల్ప ఊరట

విశాలాంధ్ర - పూతలపట్టు: కాణిపాకం ప్రధానార్చకులు గత నెల ఏడవ తేదీన రాష్ట్ర హైకోర్టు నందు సస్పెండ్ ఉత్తర్వులను సస్పెండ్ చేసి మరల ప్రధానార్చకలను తిరిగి ప్రధానార్చుకో ప్రధాన అర్చకులుగా కొనసా గించాలని హైకోర్టు డబ్ల్యూపీ నెం.3687/2025 దాఖలాలు చేసినారు. ప్రధాన అర్చకులు, ఫిర్యాదుదారుడు వేచిన పిటిషన్లు మీద ఫిబ్రవరి 28, 2025లో ఇరువురు తరపున, ప్రభుత్వం తరపున సుదీర్ఘ వాదనలో విని అనంతరం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ను వెల్లడించి కార్యనిర్వహణ అధికారి తిరిగి ప్రధాన అర్చకులు వారిని విధుల్లోకి తీసుకోవాలని, ఫిర్యాదుదారుడని సమక్షంలో పూర్తి విచారణ చేసి విచారణ నివేదిక ఆధారంగా క్రమశిక్షణ చర్యలు చట్ట ప్రకారం ముగించాలని కీలక ఆదేశాలు జారీ చేసినది.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే టిడిపి ధ్యేయం

విశాలాంధ్ర - చిత్తూరు: మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ధ్యేయమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి లు పేర్కొన్నారు శుక్రవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ అమలు చేస్తున్నారని ఇందులో భాగంగా ప్రతి మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సహాయం పొంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు అనంతరం మహిళలకు పూలమాలలు వేసి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం కొత్త గా ఈ సైకిల్ లను సబ్సిడీ ద్వారా మహిళా లబ్ధిదారులకు పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క ఈ సైకిల్ విలువ 44 వేల రూపాయలు విలువ కాగా సబ్సిడీ ద్వారా 9 వేల రూపాయలకే 50 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి సీతాపతి చిన్నకృష్ణ, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చు

విశాలాంధ్ర - తిరుపతి: మహిళల భాగస్వామ్యంతో సమాజంలో సంపదను సృష్టించవచ్చని, జ్ఞాన సంపదకు మించిన సంపద లేదని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి హెచ్ వెంకయ్య చౌదరి పేర్కొన్నారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఈవో మాట్లాడుతూ, భారతీయ నాగరికత మొదలైనప్పటి నుండి మహిళలకే పెద్దపీట వేశారని, సృష్టికి మూలం స్త్రీ అని, కుటుంబాన్ని ముందుండి నడపగల శక్తి మాతృమూర్తి సొంతమని పేర్కొన్నారు. భారతీయ సమాజం మొదట్లో మాతృస్వామిక వ్యవస్థగా ఉండేదని, క్రమంగా పితృస్వామిక వ్యవస్థగా మారిందని చెప్పారు.వర్తమాన సమాజంలో మహిళలు ఆయా రంగాల్లో ఎంతో ప్రావీణ్యం సంపాదించి ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. పురుషాధిక్య సమాజంలో ఉన్న మహిళలు జ్ఞానానికి మరింత పదును పెట్టాలని, జ్ఞానం మనిషిని తారాస్థాయికి తీసుకెళుతుందని, ఇందుకోసం పాఠ్యపుస్తకాలతో పాటు ప్రపంచ జ్ఞానాన్ని అందించే ఇతర పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. టీటీడీ ఉద్యోగినులు తమ ఇంటిని చక్కబెట్టుకున్న విధంగానే, సంస్థ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేయడానికి కృషి చేయాలని కోరారు. మహిళలు ఉన్నత హోదాలలో వుంటే అవినీతిని కట్టడి చేయవచ్చని తెలిపారు.టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి రంగశ్రీ మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళకు పూజనీయమైన స్థానం ఉందని, స్త్రీని దేవతగా పూజించడం ఇక్కడ మాత్రమే ఉందన్నారు. మహిళలు విద్యావంతులైతే ఆ కుటుంబం, సమాజం అభివృద్ధి సాధిస్తాయని చెప్పారు. మహిళలు జ్ఞానాన్ని అలవరచుకుని స్త్రీ పురుష సమానత్వాన్ని చాటాలన్నారు. సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించగలరన్నారు.టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి జానకీ దేవి మాట్లాడుతూ, మహిళలు రాజ్యపాలనతో పాటు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని తెలియజేశారు. పురుషులు బుద్ధితో ఆలోచిస్తే, మహిళలు హృదయంతో ఆలోచించి పాలన సాగిస్తారని చెప్పారు. మహిళ విజయం వెనుక కుటుంబం ప్రోత్సాహం తప్పక ఉంటుందన్నారు. అంతరిక్ష యానం నుంచి యుద్ధరంగం వరకు అన్నింటా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని మాట్లాడారు. ప్రముఖ వైద్యులు డా.రేఖ మాట్లాడుతూ, ఎవరి జీవితానికి వారే కర్త, కర్మ, క్రియలని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలు ఇతరులపై ఆధారపడకుండా తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు మానసికంగా శారీరకంగా, ధృడంగా ఉంటేనే సంపూర్ణంగా శక్తివంతురాలు అవుతుందన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - పలమనేరు: పట్టణం లోని ఐసిడిఎస్ కార్యా లయం ఆవరణలో ముందస్తు మహిళా దినోత్సవంను శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడు తూ మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహి ళా దినోత్సవం జరపాల్సి ఉండగా శనివా రం సెలవు రోజు కాబట్టి ముందుగా జర పాలసి వచ్చిందన్నారు. ఈ దినోత్సవానికి మహిళా డాక్టర్లు శారద, సుధారాణి, ఎస్సై స్వర్ణ తేజ, లెక్చరర్ రుక్మిణి, బాలికల పాం శాల హెచ్ఎం కుప్పమ్మ ముఖ్య అతిథు లుగా హాజరైనారు. ఈ సందర్భంగా హాజ రైన ముఖ్య అతిథులకు సామాజిక సేవా దాత శ్రీపురం సీతారామయ్య, వీరి పెద్ద కోడలు సునీత చేతుల మీదుగా శాలువులు కప్పి ఘనంగా సన్మానించారు. లెక్చరర్ రుక్మిణి, ఎస్సై స్వర్ణ తేజ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుం డాలని, అప్పుడే సమ సమాజం ఏర్పడ డానికి అవకాశం ఉంటుందని తెలిపారు. టెక్నాలజీ పెరిగే కొద్దీ మహిళలు, బాలికల యొక్క మేదస్సు దానికి అనుగుణంగా పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కు లు పూర్తిస్థాయిలో అమలు కాలేదని, వాట కోసం మనమందరము పెద్ద ఎత్తున శ్రమించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే భారతదేశంలో పురుషాధిపత్యం చెలరేగు తున్నదనడానికి మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలే నిదర్శనం అన్నారు. ఎక్కడో అమెరికా దేశంలో ఓ రాష్ట్రమునందు 5000మంది మహిళా కార్మికుల చేత ప్రారంభమైన పోరాటం ప్రపంచ దేశాల్లో అలుముకుందని గుర్తు చేశారు. ఈ అంతర్జాతీయ మహిళా దినో త్సవం ఒక చారిత్రాత్మకమైన ఉద్యమ పం డుగగా జరుపుకోవాలని కోరారు. పిల్లల తల్లిదండ్రులు చిన్నతనం నుండి విద్యతో పాటు, సామాజిక నైపుణ్యతలు, మానవతా విలువలు ఇంటి దగ్గరే వారికి బోధించాల న్నారు. బాలికలను అన్ని రంగాల్లో పాల్గొ నడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహం కల్పిం చి ధైర్యంగా ముందుకు పంపించాల న్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూ పర్వై జర్లు నజ్మా, మాధవి లత, గీత, శారద మ్మ, ద్రాక్షాయని, పుష్ప, అంగన్వాడి వర్క ర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మహిళా శక్తి ప్రపంచానికి ఆదర్శం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగము మరియు ఉమెన్ ఎం పవర్మెంట్ సెల్ సంయుక్తంగా శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో పురుషులకు సమా నంగా రాణిస్తున్నారని, శ్రీ శక్తి ప్రపంచానికి ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మహిళా డాక్ టర్లు గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి, అనస్తటిస్ట్ డాక్టర్ శృతి, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ శృతి భాగ్యం ముఖ్య అతిథులుగా పాల్గొని వారు ఈ స్థా యికి రావడానికి సల్పిన కృషిని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా వివరించారు. అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రాయింగ్, పెయింటింగ్ కాంపి టీషన్లో ఉత్తీ ర్ణులైన విద్యార్థినిలు ఎం జ్ఞాన ప్రసన్న, ఎన్ మానస, మీ పూర్ణిమ లకు బహుమతులు అందజేశారు. అనంతరము కళాశాల తం పున మహిళా అతిథులను ఘనంగా సత్క రించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సిఎన్ లత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి తదితర అధ్యాపకు లు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దానం సామాజిక బాధ్యతగా భావించాలి

టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పుణ్యభూమిగా, కర్మభూమిగా ఘనకీర్తి కలిగిన మన భారత దేశంలో సాంస్కృతిక వారసత్వంగా వచ్చిన దా నం అనేది సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరు భావించాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం. ఉమేష్ రావు పిలుపునిచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించ డంలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞ తలు తెలుపుతూ, దేవదేవుని ఆశీస్సులు అం దరికీ లభించాలని కోరుతూ ఈరోజు తెలుగు దేశం పార్టీ బిసి విభాగం నాయకుల ఆధ్వ ర్యంలో స్థానిక అంబలి స్వామి ఆశ్రమం వద్ద అన్నదానం నిర్వహించారు. భక్తుల సంతృప్తే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని శ్రీకాళహస్తి నియో జకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పకడ్బం దీగా డిజైన్ చేసి, అధికార అనధికార వ్యవస్థ లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ఎక్కడా ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్స వాలను నిర్వహించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. సమాజంలో నిరాదరణకు గురై కూడు, గుడ్డ, నీడ లేని వారికి ఆశ్రయం కల్పించి, వారిని ఆకలి బాధ నుంచి గట్టెక్కిం చడానికి ఆహారాన్ని అందించే గొప్ప సహృద యం సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె, బి.గిరిప్రసాద్, సునీల్, వంశీ, భాస్కర్, మణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియో జకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలమేరకు ఎస్సీ వార్డు అయినటు వంటి శ్రీకాళహస్తి లోని ఒకటో వార్డు వీఎం పల్లి నందు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఒకటో వార్డు వీఎంపల్లి నందు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ తక్షణమే ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు గడిపూడి విజయ్ కుమార్ చొరవతో స్థల పరిశీలన చేసి గ్రీన్ పానెల్ సంస్థ వారు ఆమోదం తెలిపారు. ఆర్.ఓ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయడంతో 1 వార్డు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 1 వార్డు ఇన్చార్జి కూలి సన్నీ, ఉపాధ్యక్షుడు కయ్యూరి వెంకయ్య బాబు, కార్యదర్శి పసల రామకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం విక్రమ్ కళాశాల పూర్వ విద్యార్థులు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 17వ తేదీ నుంచి పరీక్షలు రాసే 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అం దించినట్లు విక్రమ్ కళాశాల పూర్వ విద్యా ర్థులు ఈ సందర్భంగా చెప్పారు. విద్యా ర్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలి తాలు సాధించాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీకాంత్, ఎంజీఎం మధు, సురేష్ రెడ్డి, హేమనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురాతన వస్తు ప్రదర్శనను తిలకించిన డాక్టర్ చంద్రప్ప

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులచే ఏర్పా టు చేసిన పురాతన వస్తు ప్రదర్శనను బిజ పి తిరుపతి జిల్లా మాజీఅధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శుక్రవారం తిలకించారు. విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారు 100 సంవత్సరములకు ముందు వాడిన (యాం టిక్) పురాతన రాగి, ఇత్తడి, కంచు, చెక్క, రాగి, ఇత్తడి నాణెములు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్య క్షులు డాక్టర్ చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా విచ్చేశారు. వీరికి విజేత స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్ సాదర స్వాగతం పలికారు. అనం తరం విద్యార్థులు ఏర్పాటు చేసిన పూర్వీకుల కాలంనాటి వస్తువులను ముఖ్య అతిథులు పరిశీలించారు. భావితరాలకు విద్యార్థి దశ నుంచి పురాతన ప్రాచీన వస్తు వుల ప్రాముఖ్యతను వాటి యొక్క ప్రాశ్య స్తన్ని తెలియజేయాలని పాఠశాల యాజ మాన్యానికి సూచనలు, తెలియజేశారు.

యునైటెడ్ టీవీఎస్ జూపిటర్ ద్విచక్ర వాహనం విరాళం

విశాలాంధ్ర - పూతలపట్టు: స్వయంభు శ్రీ వరసిద్ది వినాయక స్వామి దేవస్థానంనకు కడపకు చెందిన ఉదయ రెడ్డి యునైటెడ్ టీవీఎస్ జూపిటర్ నూతన వాహనం 115000రూపాయలు విలువగల కొత్త మోడల్ టీవీఎస్ జూపిటర్ వాహనమును ఆలయ ఈవో కె పెంచల్ కిషోర్ చేతుల మీదుగా విరాళంగా అందజేశారు. ఈ విరాళాదాతకు ఆలయ సంప్రదాయ ప్రకారము స్వామివారి దర్శన సౌభాగ్యం కల్పించారు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు సూపర్ డాన్స్ కోదండపాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పురంధేశ్వరికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భార తీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధే శ్వరికి శుక్రవారం తిరుపతి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తీ శ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చిత్తూరులో జరిగే బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి పురంధేశ్వరి రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన సందర్భంగా ఆమెకు డాక్టర్ చం ద్రప్ప ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా ముక్కంటి శేషవస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. చంద్రప్ప కుమారుడు కుమారుడు తరుణ్, నేతలు పాల్గొన్నారు.

పోస్టల్ కృష్ణమూర్తిని అభినందించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలం లోని పోస్టల్ డిపార్ట్మెంట్ 44 సంవత్సరా లుగా పనిచేసే పదవి విరమణ పొందిన కృష్ణమూర్తిని పుంగనూరు నియోజకవర్గ మాజీ మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సన్మానించి అభి నందనలు తెలిపారు కృష్ణమూర్తి సేవలు మరువరానివని ఆయన తెలిపారు మండ లంలో మంచి పేరు సంపాదించిన అంద రికీ సుపరిచితుడైన కృష్ణమూర్తి పదవి విరమణతో లోటు ఏర్పడింద ని గ్రామ స్తులు అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప నాగభూషణం జడ్పీటీసీ దామోదర్ రాజు అంజిబాబు నరసింహ యాదవ్ చౌడేపల్లి యువనాయకుడు క ళ్యాణ్ భరత్ మండలంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

పోలీసుల విధి నిర్వహణపై విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర - పాకాల: పోలీసుల విధి నిర్వహణపై శుక్రవారం పాకాల సిబి సుదర్శ న ప్రసాద్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ సాధికారత వారోత్సవాల్లో భాగంగా పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా విద్యార్థినులకు సి.ఐ సుదర్శన్ ప్రసాద్ పోలీ సుల పని తీరును వివరించారు. విద్యార్థి నులకు పోలీస్ స్టేషన్లోని విభిన్న విభాగాల గురించి తెలిపారు.మహిళా భద్రత, అత్య వసర వ్యవస్థ,భద్రతా యాప్ల ఉపయోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసులు తమ విధుల్లో ఉపయోగించే ఆధు నిక ఆయుధాలు,కమ్యూనికేషన్ పరికరాలు, సెఫ్టీ గాడ్జెట్లు,మిషనరీ సామాగ్రి గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెల్ప్లైన్ నంబర్లు,స్వీయరక్షణ పద్ధతులపై మెలుకువలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులకు నైతిక విలువలు, ధైర్యసా హసాలు, లైంగిక వేధింపులను ఎదుర్కోవ డానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యా పకులు,విద్యార్థినులు,సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- 10న చలో విజయవాడకు తరలిరావాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు

విశాలాంధ్ర – పుత్తూరు: అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 10న చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ట్లు తెలిపారు. గతంలో సమ్మె సందర్భంగా అప్పటి ప్రభుత్వం చర్చలు సందర్భంగా కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది వేతనాలు కూడా 2024 జూలైలో పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ గత ప్రభుత్వం కార్మికులు. సమస్యలు. పరిష్కరించడంలో విఫలమైనందున సమ్మె సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నాయకులుగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు గారు అంగన్వాడీ కార్యకర్తల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి మేము అధికారానికి వస్తే జీతాలు పెంచి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సందర్భంగా నాటికి 95 మంది కార్మికులు ఉద్యోగస్తులందరూ కూటమి ప్రభుత్వానికి ఓటు వేయడం జరిగింది అధికారం చేపట్టి తొమ్మిది నెలలకు కావస్తున్న ప్రభుత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్పటికీ కనీసం స్పందించలేదు .ప్రభుత్వంలో కదలిక రావాలని ఈనెల 10వ తారీఖున అంగన్వాడి వర్కర్స్ రాష్ట్ర కార్మిక సంఘాలైన సిఐటియు ఏఐటియుసి ఐఎఫ్టియు మూడు యూనియన్ల ఆధ్వర్యంలో చలో విజయవాడకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచుతామని ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు అంగనవాడి కార్యకర్తలను స్థానిక ఉన్న పీడీ సిడిపివోలు సూపర్వైజర్లు ప్రతి నెల 31తారీకు లోపు సెక్టార్ మీటింగ్లు జరుగుతున్నాయి ఇది ఆనవాయితీగా జరిగే మీటింగ్లో కానీ చలో విజయవాడకు పిలుపు ఇచ్చిన తర్వాత ఈనెల 10వ తారీఖున సెక్టార్ మీటింగ్ ఉంది అందరూ రావాలని నోటీసులు ఇవ్వడాన్ని ఏఐటియుసిగా తీవ్రంగా ఖండిస్తున్నాం. అంగన్వాడి కార్యకర్తలను భయాందోళనలకు గురి చేసే విధంగా అధికారుల వైఖరి ఉన్నది . ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకొని అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వారి సమస్యలు పరిష్కరించే దానికి రాష్ట్ర ప్రభుత్వం ముం దుకు రావాలని పిలుపునిచ్చారు. శాసన మండలిలో అంగన్వాడి వాళ్లకి శ్రీ సంక్షేమ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలు పరిష్కరించడానికి ముందుంటా మని అంగన్వాడీ కార్యకర్తలకు మట్టి ఖర్చు లు కింద పదైదు వేలు,అంగన్వాడి కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద లక్ష రూపాయలు ఆయమ్మలకి 40 000 వేలు ,అంగన్వాడి టీచర్లో వయోపరిమితిని 60 నుంచి 62 పెంచుతామని ప్రకటించడం జరిగింది. కానీ గత ప్రభుత్వంలోని హామీలు ఇవ్వడం జరిగింది. హామీలను అమలుపరుస్తూ వేతనాలు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులను పిలిచి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీగా డిమాండ్ చేశారు.

విజేత పాఠశాలలో ఘనంగా ఫుడ్ కార్నివాల్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: విజేత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫుడ్ కార్నివాల్ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు అందరూ ఫుడ్ కార్నివాల్లో పాల్గొని పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను ప్రదర్శించారు. విటమిన్స్, మినరల్స్, కాల్షియం కల రాగి, జొన్న, సజ్జ వంటి ఆహార పదార్థాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి విచ్చేసి విద్యార్థుల ప్రదర్శన తిలకించి వారిని అభినందించారు. పాఠశాలకు సహకారం అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ఉమా సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

విశాలాంధ్ర – చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు ప్రతి శుక్రవారం రాహుకాల అభిషేక పూజలు నిర్వహించుట ఆనవాయితీ పూజలో పాల్గొనడానికి దంపతులు అధిక సంఖ్యలో ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి పూజలో పాల్గొంటారు పాల్గొన్న భక్తులకు ఆలయ ఏకాంబరం తీర్థప్రసాదాలు అమ్మవారి దృశ్యాలతో సత్కరిస్తారు ఉదయం 10: 30 12 గంటల వరకు అభిషేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు ప్రతి శుక్రవారం వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహిస్తారు భక్తులకు సాగునీరు అందుబాటులో ఎల్లప్పుడూ ఉండేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు గంగిరెడ్డి సుధాకర్ కృష్ణప్ప చిన్న గంగిరెడ్డి రాజన్న ప్రసాద్ హరి బాబు వేద పండితులు గోవర్ధన్ శ్రీధర్ వశిష్ట ఆలయ సిబ్బంది రామనాథం కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి మంజునాథ్ ముని రాజా విజయ్ సూరి దొరస్వామి తాతయ్య చలపతి భారతి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ చంద్ర శేఖర్ రాజుకు ఉత్తమ అవార్డు ప్రదానం

విశాలాంధ్ర – పుత్తూరు: మైసూరులోని కే ఎల్ ఈ మెడికల్ కాలేజ్, బెల్గాం కర్ణాటక లో జరుగుతున్న 12 వ అంతర్జాతీయ సదస్సులో ఎత్నోఫార్మాకాలజీ, సాంప్రదాయ ఆరోగ్య పద్ధ తులు, సమకాలీన వైద్య శాస్త్రాలను సమగ్రపం చడంవంటి విభాగంలో పుత్తూరు శెల్య వైద్యం మీద సాంప్రదాయ వైద్య పద్ధతులు మీద సమగ్ర ప్రజెంటేషన్ చేసినందుకు పుత్తూరు లోని శెల్య వైద్యులు డాక్టర్ చంద్ర శేఖర్ రాజు కు ఉత్తమ అవార్డు పొందారు.అదే వేదిక మీద పారంపార్య వైద్య మహా సంఘం,శ్రీ వెంకటే శ్వరా విశ్వవిద్యాలయం భాగస్వామ్యంతో సం యుక్తంగా నిర్వహించు సదస్సు బ్రోచర్, ఆహ్వానం పత్రికను సమావేశంలో విడుదల చేశారు. అంతర్జాతీయ ప్రతినిధులతో కలసి ప్రచురించిన బ్రోచర్ విడుదల చేశారు.ఈ సమావేశం లో వివిధ విభాగాల ప్రతినిధులతో పాటు పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు, పుత్తూరు శల్యవైద్యులు చంద్రశేఖర్ రాజు, సోమశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మనసంస్కృతి సేవా ట్రస్ట్ మూడవ వార్షికోత్సవం

విశాలాంధ్ర – చంద్రగిరి: అంతర్జాతీ య మహిళా దినోత్సవం సందర్భంగా మ న సంస్కృతి సేవా ట్రస్ట్ అధ్వర్యంలో చం ద్రగిరి లోని ప్రాంతీయ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మహిళా సిబ్బంది ని సన్మానించటం జరిగింది. ఆనందోత్సాహాల మధ్య మూడవ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. పారిశుధ్య కార్మికుల కు చీరలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ట్రస్ట్ చైర్మన్, బిజెపి జిల్లా కార్య దర్శి కాయం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీలను పురాణకాలం నుండి గౌరవించే సంస్కృతి సాంప్రదాయలు కలిగివున్నామని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కో సం, సాధికారత కోసం అనేక రకాల పథకాలు పారిశ్రామిక రంగము లో, మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళలకు అధిక ప్రాధాన్యత గౌరవం ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఇటువంటి అవకాశాలను దేశం లోని అన్నివర్గాల మహిళలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించి ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామి దేశంగా నిలపటం కోసం అందరం కలిసి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి గ్రామ సర్పంచ్ రూప రామమూర్తి, హాస్పిటల్ సూపెరిడెంట్ డా. అరుణ, బీజేపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్య దర్శి వెంకటముని, బీజేపీ చంద్రగిరి మం డల అధ్యక్షుడు పురుషోత్తమ రెడ్డి, ఇందు శేఖర్, ట్రస్ట్ సభ్యులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు జయరాము, ట్రస్ట్ సభ్యురాలు కాయం తేజోవతి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

గంగ నీటితో రైతులను ఆదుకోండి

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ: వర్షాభావంతో వెనకచిక్కి వేసుకున్న పంటలు ఎండి పోతున్నాయి తెలుగుగంగ నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని తెలుగు గంగ డి ఇ పెంచెలయ్యకు రైతులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతులు అధికారులతో మాట్లాడుతూ నేలవాయి, కలివెట్టు, కుక్కంబాకం, తలారివెట్టు, నెరబికం డ్రిగ, వేణుగోపాలపురం, తదితర గ్రామాల రైతులు, ఆరుతడి పంటలు, వాణిజ్య పంటలైన మిరప, పుచ్చ, వేరుశనగ పంటలు సాగులో ఉన్నాయి, నీళ్ళు లేక ఎండిపోయే దశకు చేరుకున్నాయి, అధికారులు ప్రస్తుతం గంగ నీరు నిలుపుదల చేయడంవలన పంటలు ఎండిపో తున్నాయి అవేదన వ్యక్తం చేశారు, ఒక్క నెల వరకు గంగ నీరు అందించి రైతులను ఆదుకోవాలన్నారు, డిఈ స్పందిస్తూ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి రైతులకు నీరు విడదల చేస్తామంటూ హామీ ఇచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, రవి నాయుడు, రైతులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర – చిల్లకూరు: తూర్పు కను పూరు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర నిర్వహించే సమయం సమీపిస్తున్న తరుణం లో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా అధ్యక్షతన శుక్రవారం ముత్యాలమ్మ సన్నిధి లో సమీక్ష సమావేశానికి గూడూరు డివిజన్ లోని అన్ని శాఖల ముఖ్య అధికారులను ముత్యాలమ్మ దేవస్థానం కార్యనిర్వాహణాధి .కారి కొమ్మలపూడి నవీన్ కుమార్ ఆహ్వానించారు. సబ్–కలెక్టర్ భద్రతా ఏర్పాట్లు డిఎస్పి గీతాకుమారి పర్యవేక్షణలో ఉంటాయన్నారు. ఆర్ టిసి అధికారులు భక్తులకు ఇబ్బందులు లేకుండా రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యుత్, అగ్ని మాపక, పారిశుధ్యం, తాగునీరు, వైద్యాధికారులతో ఏర్పాట్లు సమీక్షించారు. చైర్ పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన విధంగానే ఈసంవత్సరం కూడా శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ సహకారంతో, స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో, ఆలయ కమిటీ సభ్యులు మరియు అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో, ఇవో నవీన్ కుమార్ సూచనలను తీసుకుని ముత్యాలమ్మ జాతరను విజయవంతం చేసేందుకు ముందుకు పోయేందుకు పిలుపునిచ్చారు. చిల్లకూరు, కోట తాహాశీల్దార్లు శ్రీనివాసులు, జయజయరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మందుల షాపులను ఉపయోగించుకోవాలి

- బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వ మందుల షాపు నందు పేద ప్రజలకు చౌక ధరలో లభించే మందులను ఉపయోగించుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కోరారు. ప్రధానమంత్రి జన్ ఔషధిక్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా డ్రగ్ కంట్రోలర్ కార్యాలయం, అసిస్టెంట్ డైరెక్టర్ హరి ప్రసాద్ సూచనలు మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి పట్నంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రధానమంత్రి జన్ ఔషదిక్ కేంద్రం ఆధ్వర్యంలో జన ఔషధ మందులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మధ్యతరగతి, పేద ప్రజలకు అనుగుణంగా అతి తక్కువ ధరలో ప్రధానమంత్రి జన్ ఔషధీ మందులు అందిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ రసాయన. ఎరువుల మంత్రిత్వ శాఖ, ఫార్మసిటికల్స్. అండ్ మెడికల్ డివైస్ బ్యూరో ఆఫ్ ఇండియా వారి సమన్వయంతో గుర్తింపు పొందిన కంపెనీల నాణ్యతకు తగ్గకుండా అతి తక్కువ ధరలో ఎక్కువ నాణ్యతతో మందులు ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రంలో అందిస్తున్నారని చెప్పారు. ఇప్పుడున్న కాలక్రమమైన ఎక్కువ ఖర్చయ్యే బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, గ్యాస్ సమస్యలకు నాణ్యత కలిగిన మెడిసిన్స్ తక్కువ ధరలకే అందిస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ విజయ లక్ష్మీ, శ్రీకాళహస్తి మెడికల్ షాప్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

విశాలాంధ్ర – చిత్తూరు: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో శనివారం ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలపై చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10గం 11గం మధ్య వినతులు సమర్పించవచ్చని తెలిపారు. శాసనసభ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వినతులు స్వీకరించనున్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర – పాకాల: మహిళలు బాగా చదువుకొని అన్ని రంగాలలో రాణించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ అధ్యక్షతనఅంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు చదువుకున్నప్పుడే సమాజంలో విలువ గౌరవం పెరుగుతుందని తెలియజేశారు. మహిళా విభాగం సమన్వయకర్త డాక్టర్ మాధవి మాటాడుతూ స్త్రీల సమస్యలకు నిజమైన పరిష్కారం విద్య ద్వారానే లభిస్తుందన్నారు. చదువుకోవడం వల్ల మహిళలకు హక్కుల పట్ల అవగాహన కలగడంతోపాటుఆర్థిక స్వావలంబన, ఆత్మ గౌరవం పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాసలమణి అధ్యాపకులు ఈశ్వర్‌బాబు, ఆదిశేఖర్ రెడ్డి, మోహన్ బెహారా, చిట్టి కళావతి, విష్ణుప్రియ, నాగమణి పాల్గొన్నారు.

ఆది శంకరలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – గూడూరు: గూడూరు పట్టణ పరిధిలోని ఆది శంకర ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్.ఆర్ ఐ.టి.ఆర్.ఎఫ్ఐడి హెడ్ మనీషా ఖొమేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. మహిళా సాధికారత గురించి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం పలువురుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్ అండ్ డి డాక్టర్ కల్పన ,డాక్టర్ ఎస్.వి పద్మావతి , డాక్టర్ కె. విజయనిర్మల, డాక్టర్ జి సునీత, డాక్టర్ మధురమ్మ, ఇతర మహిళా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

విశాలాంధ్ర – చిల్లకూరు: పారిచెర్లవారిపాళెం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నతపాఠశాలకు సింహపురిరెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రింటర్ ని శుక్రవారం బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, పరిదిరెడ్డి రామమోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలించిన హృదయం

- ఓ పేద విద్యార్థికి మలుపు
- డాక్టర్ కోటేశ్వరబాబు దాతృత్వం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పదో తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో సామగ్రీ పంపిణీకి సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు శ్రీకారం చుట్టారు. ఇలా పయనిస్తున్న సమయంలో దారి వెంట చినిగిన బట్టలు, పుస్తకాలు కిందపడిపోయే విధంగా సంచితో వెళుతున్న ఓ విద్యార్థి కంటపడ్డాడు. ఆ సన్నివేశం కదలించింది. వెంటనే ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి ఆ పిల్లాడి వద్దకు వెళ్లి పలకరించాడు. ఆ విద్యార్థి పరిస్థితితో చలించిన హృదయం దాతృత్వాన్ని చాటుకుంది. ఆదుకోవాలనే తన సంకల్పంతో ప్రముఖ సంఘ సేవకులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మరోసారి తన ఉదారతను చూపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందిస్తూ వస్తున్నారు ఆయన. శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు, ఏర్పేడు మండలాలను పూర్తి చేసుకుని రేణిగుంట మండలంలోకి అడుగుపెట్టారు. ఇలా చేస్తున్న పర్యటనలో మార్గమధ్యంలో గుత్తివారిపల్లి ఉన్నత పాఠశాలకు వెళ్లే క్రమంలో చినిగిన బట్టలు ధరించి పుస్తకాలు కిందకు పడిపోయే విధంగానున్న సంచిని తగిలించుకుని పరుగులు తీస్తూ వెళుతున్న ఓ బాలుడు కంటపడ్డాడు. ఆ బాలుడిని ఆపి విచారించారు. ఈ పాఠశాలలోనే నాలుగో తరగతి చదువుతున్న మునితేజ ఇటీవలనే తల్లిని కోల్పోయాడు. పేదరికంలోనున్న అతని పరిస్థితి కోటేశ్వరబాబు హృదయాన్ని కదిలించింది. విద్యాపరంగా ఆదుకోవాలని సంకల్పించి పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించారు. ఆయన ద్వారా మునితేజతోపాటు తల్లిదండ్రులను కోల్పోయిన ఎనిమిదో తరగతి చదువుతున్న మరో విద్యార్థి పూర్ణలింగం పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ఇరువురు విద్యార్థులకు సాయం చేయాలని సంకల్పించారు. మునితేజకు మూడు జతల బట్టలతోపాటు స్కూల్ బ్యాగు, ఈ విద్యాసంవత్సరానికి అవసరమైన అన్ని పుస్తకాలను అందించారు. అలాగే పూర్ణలింగంకు ఈ విద్యా సంవత్సరానికి అవసరమైన విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. దీంతో ఆ ఇద్దరి విద్యార్థుల్లో అంతులేని ఆనందం ప్రవహించింది. కోటేశ్వరబాబు పాదలమీదపడి ఆశీస్సులు తీసుకున్నారు. పేదరికం ఏ విద్యార్థి చదువుకు అటంకం కాకూడదనేది తన సంకల్పం అని ఈ సందర్భంగా కోటేశ్వర బాబు తెలిపారు. పేద విద్యార్థులకు అన్ని విధాల సాయం అందించాలనే సంకల్పంతోనే ప్రభుత్వ బడుల్లో చదివే వారికి పదో తరగతి పరీక్ష సామగ్రిని అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రతియేటా పేద విద్యార్థులకు నోటుపుస్తకాలు వంటి విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పేదవాని నుంచి ధనాన్ని దూరం చేయొచ్చేమో కానీ విద్యను మాత్రం ఎవరూ దూరం చేయలేరని స్పష్టం చేశారు. ఆ విద్యకు దగ్గరి చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో ముందుకెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం ,పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగ సమానత్వం రావాలి

విశాలాంధ్ర–తొట్టంబేడు: సమాజంలో లింగ సమానత్వం సాకారమైనప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని స్వామి విద్యాప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజానాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని స్వామి విద్యాప్రకాశానంద ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజానాయుడు లింగ సమానత్వం, మహిళా సాధికారత కోసం పోరాడిన మహనీయుల సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. మహిళలు చైతన్యవంతులవ్వాలన్నారు. మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక పోటీల్లో పాలుపంచుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు బావయ్య, తులసి, సునీత సుభాషిణి, రుద్రమదేవి, జేకేసీ ఎఫ్టీఎం గిరిజ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- డాక్టర్ కోట సునీల్ కుమార్

విశాలాంధ్ర – గూడూరు: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) గూడూరు ఆధ్వర్యంలో స్థానిక గూడూరు పట్టణంలోని సన్‌రైజ్ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కోట సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుత రాష్ట్రపతి, అదే విధంగా ఆర్థిక శాఖ మంత్రి మహిళలు ముందుకు రాణిస్తూ దేశాన్ని ముందుకు నడుపుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయంలో అన్నిటిలో మొదటి స్థానంలో ఉన్నారని ఆయన తెలిపారు. దేశంలో పురాణాల నుండి కూడా స్త్రీలను గౌరవించే సంస్కృతి మన భారతదేశమ ని అందుకే భారత దేశంలో నదులు పేర్లు కూడా స్త్రీ మూర్తులతో పిలుస్తారని అలాంటి కల్మషం లేని గొప్ప వ్యక్తులు మహిళా మూర్తులని ఆయన తెలిపారు.అనంతరం బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో గొప్ప పాత్ర స్త్రీ పాత్రని, సృష్టికి మూలం స్త్రీ అని అందుకే మహిళా మూర్తులను గౌరవించడం మన సంప్రదాయం అని ఆయన పిలుపునిచ్చారు, అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో మహిళలను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు బాలమణి, ఆదిశంకర ప్రిన్సిపాల్ రూపవతి, కళాశాల అధ్యాపకులు కీర్తన, సునీత, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శివశంకర్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రణయ్, సూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

విశాలాంధ్ర – గూడూరు: గూడూరు మండల పరిధిలోని పురిటి పాలెం గ్రామ సమీపంలోని ఉన్న పంబలేరు కాలువలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైన సంఘటన చోటు చేసుకుంది. గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు మృతుడు వయస్సు సుమారు 30–35 సంవత్సరముల మధ్య ఉంటుందన్నారు. మృతుడు నల్లని ప్యాంటు, నలుపు రంగు, తెలుపు రంగు, పసుపు రంగు కలిగిన ఫుల్ హాండ్స్ గడుల చొక్కా ధరించి ఉన్నాడు అన్నారు. సుమారు 3–4 రోజుల మధ్య చనిపోయి ఉండవచ్చు అన్నారు. మృత దేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. మృతదేహం గురించి సమాచారం తెలిసినవారు వెంటనే గూడూరు రూరల్ పోలీస్ వారికి 9440796344 తెలియ చేయాలన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మంత్రికి ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర - గూడూరు: అసెంబ్లీ సమావేశాలలో భాగంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డిని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. నియోజకవర్గం లో ఉన్న దేవాలయాలకు ఉన్న కమిటీలను త్వరగా రద్దు చేయాలని, దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద రావలసిన నిధులను, చిల్లకూరు మండలం, వేళ్ళపాలెం గ్రామం నందున్న భీమేశ్వర స్వామి దేవాలయం కు నిధులను మంజూరు చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో ఈద్గా పనులు ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ముస్లిం మైనార్టీలకు ఇష్టమైన మాసం రంజాన్ మాసం. ఈ మాసంలో ముస్లిం సోదరులు నెలరోజులపాటు ఉపవాస దీక్షలు ఉండి అల్లాను ప్రార్థిస్తారు. అటువంటి పవిత్రమైన రంజాన్‌లో ఈద్గా పనులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో శుక్రవారం ప్రారంభించారు. శ్రీకాళహస్తిలో రంజాన్ మాసం లో ముస్లిమ్స్ మైనారిటీ సహోదరులు కోసం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈద్గా నిర్మాణం చేపట్టారు. మైనారిటీ లీడర్ షేక్ జహీర్ అహమద్ తన వంతు బాధ్యతగా ఈద్గా పనుల కోసం 40 సిమెంట్ బస్తాలు పట్టణ అధ్యక్షులు విజయ కుమార్ సమక్షంలో అందించారు. ఈద్గా పనులను ప్రారంభించడం పట్ల ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేసి, ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంట రమేష్, విజయ్, జీలాన్ భాయ్, అబ్దుల్ కరీం, బషీర్ భాయ్, బ్యాంకు కరీం, అంజద్ భాయ్, మైనార్టీ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

జనసేన 12వ వార్షికోత్సవ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: మండల పరిధిలోని చదల గ్రామంలో ఉండు నియోజకవర్గ జనసే న నాయకులు ఎన్ వేణుగోపాల్ రెడ్డి నివాసం నందు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు శుక్రవారం రోజున సమావేశం కావడం జరి గింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాజంపేట సమన్వయకర్త కృష్ణ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీన పిఠాపురంలో జరుగు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ ను ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త తరలివచ్చి జయప్రదం చేయాలని కోరడం జరిగింది సుదీర్ఘకాలం అనంతరం మన పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి కార్యక్రమం కావడంతో పార్టీ జాతీయ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుతున్నారన్నారు అందువలన ఈ సభ విజయవంతం కోసం మనమంతా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి, శివకుమార్ రెడ్డి, పగడాల రమణ, చిన్న రాయల్, నరేష్ రాయల్, చైతన్య నారాయణ రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల మరమ్మతులు నాణ్యతగా చేపట్టాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తులకు సంబందించిన పనులను నాణ్యతతో చేపట్టాలని, అలాగే వసతి గృహాల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు నిర్దేశించిన గడువులోపు పంపాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల అధికారులతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాల అబివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని, కనీస మౌలిక వసతుల కోసం అవసరమైన అన్ని మరమ్మత్తుల కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని వాటిని ప్రణాళికా బద్ధంగా వినియోగిస్తూ పనులను పూర్తి చేయాలని తెలి పారు. సంబంధిత శాఖ అధికారులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలని శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతు న్నామని, మన జిల్లాలో వసతి గృహాల్లోని, అవసరమైన మరమ్మత్తులు మరుగు దొడ్లు రిపేరీ, రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి మరమ్మత్తులు పనులను నాణ్యతగా ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం మెటీరియల్ వాడరాదని సంబంధిత అధికారులు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

సుపరిపాలన అందించడం బిజెపికే సాధ్యం

జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

విశాలాంధ్ర- చిత్తూరు: సుపరిపాలన అందించడం భారతీయ జనతా పార్టీకే సాధ్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకొని చిత్తూరు జిల్లాలో బిజెపిని గ్రామస్థాయి నుంచి బొలోపెతం చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం చిత్తూరులో జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా పార్టీ కార్యకర్తల ఉద్దేశించి పురందేశ్వరి మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా రాజకీయ కార్యాచరణతో ముందు తీసుకెళ్లాలన్నారు. పార్టీకి చిత్తశుద్ధితో పనిచేస్తే వారికి తగిన గుర్తింపు ఇచ్చేది ఒక్క బిజెపికే సాధ్యమని తెలిపారు. ప్రతి కార్యకర్త రాజకీయ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్రంలోడబ్బులు ఇంజన్ సర్కారుతో అభి వృద్ధి పరంగా ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు.పొత్తు నియమావళి పాటిస్తూ కూటమి ప్రభుత్వా నికి సహకారాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రానున్న సంస్థ గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సహకారంతో బిజెపి అభ్యర్థులను బరిలో దింపి అధిక స్థానంలో విజయం సాధించే దిశగా ముందడుగులు వేయాలన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం చిన్నభిన్నమైన నేడు కేంద్ర సహకారంతో రాష్ట్రం ప్రగతి వైపు అడుగులు వేస్తుందని చెప్పారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే వారికి తన గుర్తింపు ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంలో పార్టీ కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. పార్టీ కోసం అంకితభావంతో ఉన్న ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత పార్టీ పరంగా ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త బిజెపిని గ్రామస్థాయి నుంచి బలోపేతానికి కృషి చేయాలన్నారు. భవిష్యత్తు బిజెపి దే అన్న విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, మాజీ ఎంపీ బిజెపి నేత దుర్గా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి, పలువురు బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పైపు లైన్ పనులను పూర్తి చేయండి!

నీటి కొరత లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఎం.డి. పుత్తూర్ నుండి మంగళం వరకు టిటిడి నిధులతో వేసే పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ఈ వేసవికి నీటి కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య తో కలిసి టిటిడి పైప్ లైన్ పనుల పై జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేస్తూ భవిష్యత్ లో టిటిడి సంస్థలకు, మున్సిపల్ కార్పోరేషన్ కు మంచినీటి సరఫరా కొరత లేకుండా చూడాల న్నారు. పైప్ లైన్ పనులను మున్సిపల్ కమిషనర్, ఏపీఐఐసి అధికారులు సమన్వయం చేసుకొని టిటిడి నిధులతో వేసే పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. టిటిడి పైప్ లైన్ సంబంధించిన మ్యాప్ లను పరిశీలించి, నీటి సమస్యల పరిష్కారానికి సూచ నలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ రాంబాబు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ శ్యామ్ సుందర్, ఈఈ తులసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ఎస్వీయూకు ఫైనాన్స్ ఓవరాల్ ఛాంప్ రెండవ స్థానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :జాతీయ విశ్వవిద్యాల యాల సాంస్కృతిక పోటీలలో ఎస్వీయూ కల్చరల్ కో-ఆర్డినేటర్ డా. పత్తిపాటి వివేక్,ఆచార్య మురళీధర్ నాయకత్వంలోని శ్రీవేం కటేశ్వర విశ్వవిద్యాలయ బృందానికి ఫైన్ ఆర్ట్స్ అంశం నందు ఓవరాల్ చాంప్ రెండవ స్థానం లభించింది.పంజాబ్ రాష్ట్రంలో అమితి యూనివర్సిటీ నందు జరిగిన జాతీయ విశ్వవిద్యాలయాల సాంస్కృతిక పోటీలలో ఫైన్ ఆర్ట్స్ నందు విజయకేతనం ఎగురవేసింది.వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్ నందు వర్సిటీ చరిత్రలో మొట్టమొదటిసారి జాతీయస్థాయి ఓవరాల్ రెండవ ఛాంపియన్ నిలబడటం వర్సిటీకి గర్వకారణం అని,అదే విధంగా ఈ సాంస్కృతిక అంశాలలో నాయక త్వం వహించిన డా.వివేక్,ఆచార్య మురళీధర్ లను,విజేతలను వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దక్షిణ భారతంలోనూ ప్రతిభా చూపడంతో జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే అవకాశం లభించడం వర్సిటీకి గొప్ప విషయం అని అన్నారు.వర్సిటీ నుంచి పాల్గొని విజేతలైన వారి వివరాలకే మోడలింగ్ నందు కె.తేజ మొదటి స్థానం, ఇన్స్టాలేషన్ నందు ఆర్ మౌనిక, డి.దేవా రెండవ స్థానం, మెహందీ నందు ఎస్. సంధ్య,ఎస్. దీప్తి రెండవ స్థానం ,రంగోలి నందు ఎమ్ వీరాంజనేయులు రెండవ స్థానం,పోస్టర్ మేకింగ్ నందు డి.దేవా మూడో స్థానం సాధించారు.ఈ సంద ర్భంగా వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు,విద్యార్థిని విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

శ్రీనివాస కళ్యాణోత్సవం ధర్మ రథాలు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : అమరావతిలోని వేంకట పాలెంలో మార్చి 15వ తేదీన సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణోత్సవంకు సంబంధించి ఆయా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు శ్రీవారి ధర్మ రథాలను శుక్రవారం టిటిడి ఈవో జె శ్యామల రావు జెండాను ఊపి ప్రారంభించారు. వేంకట పాలెంలో జిల్లా అధికారులతో సమీక్ష అనంతరం శ్రీవారి ధర్మ రథాలను ప్రారంభించారు. అమరావతి పరిసర ప్రాంతాల్లో ధర్మ రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి వినయ్ చంద్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

అతివలు..

దేశ అభ్యున్నతికి కొలమానాలు

విశాలాంధ్ర - తిరుపతి: స్త్రీ అంటే ఆదిశక్తి, స్త్రీ అంటే ప్రకృతి. సృష్టికే ప్రతిసృష్టి చేసి సమాజానికి మార్గ నిర్దేశనం చేసే మహిళ సంసార సాగరంలో తనకు తానే సాటి. ఓర్పు, నేర్పు, ఓదార్పులకు అమ్మగా, భార్యగా, అక్కగా, చెల్లిగా ఆత్మీయతను అనురా గాన్ని పంచే అమృతమూర్తి మహిళ.

'యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత'

ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. అనే స్పూర్తిని నిజం చేస్తూ అవని నుండి అంతరిక్షం వరకు రాజకీయ రంగం, కార్పొరేట్, వాణిజ్య, క్రీడా, విద్య, వైద్యం, అంతరిక్షం వంటి పలు రంగాలలో అతివల విజయాలకు హద్దులు లేవని అనిపిస్తోంది. ఒక సంపూర్ణ మానసిక స్థైర్యం కలిగిన స్త్రీ కండలు తిరిగిన పురుషుడి కంటే శక్తివంతమైనది. ఆమెకు ఊహ తెలిసిన వయసు నుంచి బంధం కోసం, బాధ్యత కోసం, కుటుంబం కోసం, అందరినీ కంటికి రెప్పలా కాపాడు కుంటూ ప్రేమను, ఆత్మీయతను పంచి తనవారి కోసం అహర్ని శలు కష్టించి అవమానాల్ని సహించి, కుటుంబ సభ్యుల అవసరాలు తీరుస్తూ తన ఇంటిని నందన వనంగా మార్చి మరో తరానికి దారులు సుగమం చేస్తుంది పడతి. ఇప్పుడిప్పుడే పురుషాధిక్య ప్రపంచంలో స్వేచ్ఛను సంపాదించుకొని అనేక రంగాల్లో ఎదుగుతున్నారు. కోరుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు.

కార్యేషు దాసి- కరణేషు మంత్రి భోజ్యేషు మాత- శయనేషు రంభ

అని ఒక కవి చెప్పినట్లు ప్రతి మగాడి జీవితంలోనూ స్త్రీ పాత్ర లేనిదే అతని జీవితానికి మనుగడ లేదని చెప్పాలి. మహిళలకు కొంత ఆర్థిక స్వావలంబన స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా గ్రూపుల ద్వారా కొంత మార్పు వచ్చిందని చెప్పాలి. కానీ ఇంకా రావాల్సింది ఉందనే చెప్పాలి. అందుకే సమాజ నిర్మాణంలో సగ భాగమైన స్త్రీకి సమానత్వమే దేశ ప్రగతికి మూలం అనే నినాదం కావాలంటారు. మహిళల స్థితిగ తులుబాగుపడందేసమాజంఅభివృద్ధిచెందదనిమేధావులు చెబుతుంటారు.

ఆధ్యాత్మిక నగర స్వచ్ఛతకు 'నారీ శక్తి'

నగరం కంటే ముందే మేల్కొంటారు.. రోడ్లన్నీ అద్దంలా మారుస్తారు.. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం ఎందరో మహిళలు ఏళ్ల తరబడి రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. పనే పరమావధిగా భావిస్తూ చెత్తా, చెదారాన్ని తొలగిస్తూ నగర ప్రజల ఆరోగ్యాలను కాపాడుతు న్నారు. ఆధ్యాత్మిక నగరంగా వి రాజులు తున్న తిరుపతి స్వచ్ఛతలో ర్యాంకుల సాధనలో నారీ శక్తి నేడు కీలకమైంది. అంతటిని కీర్తిని సాధించి పెడుతున్న ఆ నారీమణు లకు 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' శుభాకాంక్షలు.

ప్రతి స్త్రీ గౌరవించబడాలి: కత్తి అమ్ములు

సమాజంలో ప్రతి స్త్రీ గౌరవించ బడాలి. నేటి పరిస్థితుల్లో పురుషులకు ఏమాత్రం తీసుకొని విధంగా మహి ళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తు న్నారు. తగిన గుర్తింపు గౌరవం ఉం డాలి. తిరుపతి మున్సిపా లిటీలో 1997 నుంచి పనిచేస్తున్నా. రూ.900 వేతనం మొదలు.. నేడు రూ.21వేలు తీసుకుం టున్నా.. శ్రమను నమ్ముకుని జీవిస్తున్నాం. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.